# ఫిఖ్హ్ – మూడవ స్థాయి

[ తెలుగు ]

# منهج الفقه - المستوى الثالث

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - షేఖ్ అబ్దుర్రబ్ & సయ్యద్ యూసుఫ్ పాషా

ترجمة: – شيخ عبدالرب & سيد يوسف باشا

పునర్విమర్శ : ముహమ్మద్ కరీముల్లాహ్

مراجعة: محمد كريم الله



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2008 -1429

islamhouse.com

ISLAMIC PROPAGATION OFFICE IN RABWAH
P.O. BOX 29465 ARRIYADH 11457
TEL: 014454900 - FAX: 014970126

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة
ص.ب ٢٩٤٦٥ الريـــــــاض ١١٤٥٧
هاتـف ٠١٤٤٥٤٩٠٠– فاكـس ٠١٤٩٧٠١٢٦

# (الـــفـــقـــه- 2)

# అల్-ఫిఖ్హ్ - 3

# Al-Fiqh - 3

**Translated by**
**Syed Yousuf Pasha & Shaik Abdur Rab**

**Verified by**
**Divya Quran Educational Foundation, Hyderabad.** www.teluguquran.com
Any Corrections, Comments or Suggestions, kindly send to www.islamhouse.com **or teluguwebmaster@gmail.com**

# పాఠ్యక్రమం

| వారం | విషయం | సమయం |
|---|---|---|
| ١ | జకాహ్ అర్థము, ఆవశ్యకత, ప్రాముఖ్యతలు, ఎప్పుడు విధి అగును, | ٤٥ నిమిషాలు |
| ٢ | వేటి పై జకాహ్ చెల్లించుట విధి (తప్పని సరి) | ٤٥ నిమిషాలు |
| ٣ | వేటి పై జకాహ్ చెల్లించుట విధి (తప్పని సరి) | ٤٥ నిమిషాలు |
| ٤ | జకాహ్ ఎవరికి చెల్లించాలి | ٤٥ నిమిషాలు |
| ٥ | సియాం అర్థం, అల్లాహ్ సియాంని విధిగావించెను, ఉపవాసం ఉండుట | ٤٥ నిమిషాలు |
| ٦ | ఉపవాసపు మూల స్థంభములు, ఉపవాసపు నిబంధనలు | ٤٥ నిమిషాలు |
| ٧ | ఉపవాసం సరియగునకు నిబంధనలు, ఉపవాసపు విధానం మరియు సున్నతులు, ఇఫ్తార్ ముందు దువా చేయుట:- | ٤٥ నిమిషాలు |
| ٨ | **మాధ్యమిక పరీక్షలు** | ٤٥ నిమిషాలు |
| ٩ | ఉపవాసములో అయిష్టమైన పనులు | ٤٥ నిమిషాలు |
| ١٠ | ఈ క్రింది తెలుపబడిన రోజులలో ఉపవాసముండుట నిషిద్ధించబడినది | ٤٥ నిమిషాలు |
| ١١ | ఫిత్రా దానము (జకాతుల్ ఫిత్ర్) | ٤٥ నిమిషాలు |
| ١٢ | ఎతేకాఫ్ (అల్లాహ్ కోసం మస్జిద్ లో ఏకాంతవాసం ఉండటం) | ٤٥ నిమిషాలు |
| ١٣ | ఉమ్రా పరిచయం, ఆదేశాలు, లాభాలు, నియమనిబంధనలు | ٤٥ నిమిషాలు |
| ١٤ | ఉమ్రా మూలస్థంభాలు, తప్పని సరి విషయాలు | ٤٥ నిమిషాలు |
| ١٥ | ఉమ్రా విధానం - ఇహ్రామ్, మీఖాత్, తవాఫ్, సయీ | ٤٥ నిమిషాలు |

ఇస్లాం ధర్మం నేర్చుకోవటానికి చేసిన 4 నెలల ఈ ప్రయత్నంలో, నేను ఎంతవరకు సఫలీకృతమయ్యాను ...................... ?

| తేదీ | పరీక్ష / హోంవర్క్ - మొత్తం మార్కులు | పొందిన మార్కులు |
|---|---|---|
| | | |
| | | |
| | | |
| | | |

| | | |
|---|---|---|
| | | |

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీం بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيمِ

అనంత కరుణామయుడూ, అపారకృపాశీలుడూ అయిన అల్లాహ్ పేరుతో

# జకాహ్ (విధి దానము)

## జకాహ్ అర్థము:

నిర్ణీత సమయంలో, నిర్ణీత ధనమునుండి, నిర్ణీత ప్రజల కొరకు ఒక విధిగా ఇవ్వబడునది.

## జకాహ్ ఆవశ్యకత:

ఇస్లాం మూలస్థంభాలలో జకాహ్ ఒక ముఖ్య మూలస్థంభము. ఖుర్'ఆన్ లో చాలా చోట్ల అల్లాహ్ సలాహ్ తో పాటు జకాహ్ ని కూడ విధిగా పేర్కొన్నాడు.

وَأَقِيمُوا الصَّلَاةَ وَآتُوا الزَّكَاةَ وَارْكَعُوا مَعَ الرَّاكِعِينَ(٤٣] .{البقرة}

"సలాహ్ ను స్థాపించండి మరియు జకాహ్ ను చెల్లించండి, మరియు రుకూ చేసే వారితో రుకూ చేయండి. (అల్లాహు తఆలా ముందు వంగే వారితో మీరూ వంగిపోండి)" (2:43)

**బుఖారీ మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు:**

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు:

"ఇస్లాం యొక్క పునాది 5 స్థంభాలపై ఉంచబడినది 1). ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరు ఒకే ఒక అల్లాహ్ తప్ప, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సత్యమైన ప్రవక్త అని సాక్ష్యమిచ్చుట, 2) సలాహ్ ని స్థాపించుట, 3) జకాహ్ (విధి దానం) చెల్లించుట, 4) హజ్ చేయుట, 5) రమదాన్ నెల ఉపవాసములు ఉండుట."

2వ హిజ్రీ సంవత్సరములో జకాహ్ విధిగా చేయబడినది. ఎవరైతే జకాహ్ విధిని నిరాకరించారో వారు అవిశ్వాసానికి పాల్పడినట్లు. అతను జకాహ్ చెల్లించినప్పటికీ లేదా చెల్లించకపోయినా. మరియు ఎవరైతే జకాహ్ విధి అని నమ్మి సాక్ష్యమిచ్చి, చెల్లించుటలో సోమరితనం ప్రవర్తించిన ఎడల అతను దుర్మార్గుడు. మరియు ఎవరైనా జకాహ్ చెల్లించుట నిరాకరించిన యెడల వారికి విరుద్ధంగా ధర్మ యుద్ధం చేయడం జరుగును.

## జకాహ్ ప్రాముఖ్యతలు:

1. హృదయాన్ని మరియు ధర్మాన్ని శుభ్రపరచును. జకాహ్ పన్ను కాదు. జకాత్ చెల్లించుటవలన ఆ ధనంలో శుభం మరియు అభివృద్ధి కలుగును.
2. తోటి మానవులపై దయ కలుగును, మరియు సమాజంలో ఏకత్వం పెంపొందును.
3. ఎవరిపై అయితే జకాహ్ విధి చేయబడినదో అతనికి పరీక్ష. అతను జకాహ్ చెల్లించుటద్వారా అల్లాహ్ కు సమీపమగును. మరియు అల్లాహ్ ఆజ్ఞను శిరసావహించిన వాడగును.

## జకాహ్ ఎప్పుడు విధి అగును:

1. ముస్లింలపై, ఎందుకంటే జకాత్ వలన శుభ్రత మరియు శుభం ప్రాప్తమగును. అవిశ్వాసి అశుభ్రుడు.

2. స్వతంత్రుడై ఉండాలి. వేరే వారిపై ఆధారపడి ఉండరాదు.

3. ౙకాతు చెల్లించడానికి కావలసిన నిర్ణీత పరిమితి (నిసాబ్) – పూర్తి అయి ఉండాలి.

4. సమాజంలో శాంతిభద్రతలు ఉండాలి మరియు ఆ ధనంలో వేరేవారి హక్కు ఉండరాదు.

5. ఒక సంవత్సరము పూర్తి కావాలి.

**<u>వేటి పై ౙకాహ్ చెల్లించుట విధి (తప్పని సరి):</u>**

1. బంగారము, వెండి, ధనము (డబ్బు)

2. పంటలు, పండ్లు

3. వ్యాపారపు సామాను

4. జంతువులు (మేసే జంతువులు మేకలు, ఆవులు, గేదెలు, దున్నపోతులు, ఒంటెలు)

| క్రమ సంఖ్య | సంపద | నిర్ణీత పరిమితి (నిసాబ్) | ౙకాహ్ శాతము |
|---|---|---|---|
| 1. | బంగారము | 85 గ్రాములు | 2.5% బంగారము లేదా దాని యొక్క విలువ (ఒక హిజ్రి సం. పూర్తి ఐన పిదప) |
| 2. | వెండి | 595 గ్రాములు | 2.5% వెండి లేదా దాని యొక్క విలువ (ఒక హిజ్రి సం. పూర్తి ఐన పిదప) |
| 3. | నగదు ధనం | 85 గ్రాముల బంగారం గానీ లేదా 595 గ్రాముల వెండి ఈ రెంటిలో దేని విలువ తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని నగదు ధనం యొక్క నిర్ణీత పరిమితి (నిసాబ్) గా పరిగణించాలి. | దాని విలువ యొక్క 2.5% (ఒక హిజ్రి సం. పూర్తి ఐన పిదప) |
| 4. | వ్యాపార వస్తువులు | 85 గ్రా, బంగారం గానీ లేదా 595 గ్రా, వెండి ఈ రెంటిలో దేని విలువ తక్కువగా ఉంటే ఆ మొత్తాన్ని నగదు ధనపు నిర్ణీత పరిమితి (నిసాబ్) గా పరిగణించాలి. ఇదే నిర్ణీత పరిమితి (నిసాబ్) వ్యాపార వస్తువులకు కూడా వర్తిస్తుంది. | దాని విలువ యొక్క 2.5% (ఒక హిజ్రి సం. పూర్తి ఐన పిదప) |
| 5. | నిలువ చేయదానికి & వాటి ఘన పరిమాణం ద్వారా కొలవడానికి వీలైన పంటలు. ఉదా: గోధుమ, బార్లీ, మొక్కజొన్న, ఖర్జూరాలు, వరి,ఎండబెట్టి నులువ చేయదగిన | 618 కిలోగ్రాములు / 300 'సా' (1 'సా' = 4 దోసెళ్ళు) | వర్షం ద్వారా ఏ ఖర్చూ లేకుండా పండినచో 10%.<br>ఖర్చు చేసి కష్టించి పండించినచో 5%<br>(పంట చేతికి వచ్చిన వెంటనే |

| | | | |
|---|---|---|---|
| | ఫలాలు, పప్పు దినుసులు .... | | జకాహ్ చెల్లించాలి). |
| 6. | ఖనిజాలు,లోహాలు,మొదలైనవి. (ఉదా: బంగారము, వెండి, సీసము, రాగి) | బంగారము మరియు వెండి యొక్క నిర్ణీత పరిమితి (నిసాబ్) దీనికి కూడా వర్తిస్తుంది. | 2.5% (భూమి నుంచి వెలుపలికి తీసిన వెంటనే జకాహ్ చెల్లించాలి) |
| 7. | రికాజ్ (అవిశ్వాసుల యొక్క పాతిపెట్టబడిన ఖజానాలు) | దీనికి నిర్ణీత పరిమితి (నిసాబ్) లేదు. ఎంత కొద్ది మొత్తంలో నిధి బయటపడినా దాని పై జకాహ్ ల్లించవలసిందే. | 20% (భూమి నుంచి వెలుపలికి తీసిన వెంటనే జకాహ్ చెల్లించాలి). |
| | <u>**జంతువుల పై ఙజకాతు**</u> | | |
| | 1). ఇంటిలో పని కొరకు లేదా పాల కొరకు ఉంచిన వాటికి | | జకాతు లేదు |
| | 2). కట్టిపేసి మేపే జంతువులకు | | జకాతు లేదు. |
| 1. | మేకలు, గొర్రెలు | 40 నుండి 120 వరకు | 1 మేక లేదా 1 గొర్రె |
| | మేకలు, గొర్రెలు | 121 నుండి 200 వరకు | 2 మేకలు లేదా 2 గొర్రెలు |
| | మేకలు, గొర్రెలు | 201 ... | 3 మేకలు లేదా 3 గొర్రెలు |
| | మేకలు, గొర్రెలు | తరువాత ప్రతి నూటికి | 1 మేక లేదా 1 గొర్రె చొప్పున |
| 2. | ఆవు, గేదె, ఎద్దు, దున్నపోతు | 30 నుండి 39 వరకు<br>40 నుండి 59 వరకు<br>60 ఉన్నట్లైతే - - -<br>తరువాత ప్రతి 30 కి<br>తరువాత ప్రతి 40 కి | 1 సం. ఆవు/గేదె/ఎద్దు/దున్నపోతు<br>2 సం. ఆవు/గేదె/ఎద్దు/దున్నపోతు<br>2 సం. ఆవు/గేదె/ఎద్దు/దున్నపోతు – రెండు జకాతుగా ఇవ్వాలి.<br>1 సం. ఆవు/గేదె/ఎద్దు/దున్నపోతు<br>2 సం. ఆవు/గేదె/ఎద్దు/దున్నపోతు |
| 3. | ఒంటెలు | ప్రతి 5 ఒంటెలకు 20 వరకు | 1 మేక (25 ఉంటే 5 మేకలు) |
| | ఒంటెలు | 25 నుండి 35 వరకు | 1సం. ఆడఒంటె/2 సం. మగఒంటె |
| | ఒంటెలు | 36 నుండి 45 వరకు | 2 సం. ఆడ ఒంటె. |
| | ఒంటెలు | 46 నుండి 60 వరకు | 3 సం. ఆడ ఒంటె. |
| | ఒంటెలు | 61 నుండి 75 వరకు | 4 సం. ఆడ ఒంటె. |
| | ఒంటెలు | 76 నుండి 90 వరకు | 2 సం. ఆడ ఒంటెలు రెండు |
| | ఒంటెలు | 91 నుండి 120 వరకు | 3 సం. ఆడ ఒంటెలు రెండు. |

| | | | |
|---|---|---|---|
| | ఒంటెలు | 121 నుండి ప్రతి 40 ఒంటెలకు<br>ప్రతి 50 ఒంటెలకు | 2 సం. ఆడ ఒంటె ఒకటి.<br>3 సం. ఆడ ఒంటె ఒకటి. |

## జకాహ్ ఎవరికి చెల్లించాలి:

إِنَّمَا الصَّدَقَاتُ لِلْفُقَرَاء وَالْمَسَاكِينِ وَالْعَامِلِينَ عَلَيْهَا وَالْمُؤَلَّفَةِ قُلُوبُهُمْ وَفِي الرِّقَابِ وَالْغَارِمِينَ وَفِي سَبِيلِ اللّهِ وَابْنِ السَّبِيلِ فَرِيضَةً مِّنَ اللّهِ وَاللّهُ عَلِيمٌ حَكِيمٌ(9:60)

"ఈ జకాహ్ నిధులు కేవలం నిరుపేదలకు, అక్కర గలవారికి, జకాత్ సేవకులకు, ఇంకా ప్రోత్సాహం కొరకు, బానిసల విముక్తికి, ఋణగ్రస్తుల సహాయానికి, దైవమార్గంలో మరియు బాటసారుల కొరకు ఇది అల్లాహ్ తరఫు నుంచి నిర్ణయించ బడినది. అల్లాహ్ అన్నీ తెలిసినవాడు, వివేకవంతుడూనూ." (దివ్య ఖుర్'ఆన్ 9:60).

1. **నిరుపేదలు**: తమ కొరకు భోజన సదుపాయాలు చేకూర్చుకొనలేరు
2. **అక్కరగలవారు**: తమ ఇంటివారి కొరకు భోజన సదుపాయములు చేకూర్చుకొనలేరు.
3. **జకాహ్ సేవకులు**: వారికి వేరే ఉపాధి లేనిచో దీని నుండి ఉపాధి ఇవ్వ వచ్చును.
4. **ప్రోత్సాహం కొరకు**: ఇస్లాం వైపుకు మొగ్గు చూపిన యెడల అతనికి దీని నుండి అతని మనస్సు కుదుట పడడానికి ఇవ్వవచ్చును.
5. **బానిసలవిముక్తికి**:బానిసలను, ముస్లిం ఖైదీలను విడిపించుటకు జకాత్ ధనమును వినియోగించవచ్చును
6. **ఋణగ్రస్తుల సహాయానికి**: అప్పు తీసుకుని తీర్చలేని వారి కొరకు.
7. **అల్లాహ్ మార్గములో కష్టపడే వారి కొరకు**: కష్టాల పాలైన వారికి, కష్టాలకు గురి అవుతున్న వారికి, ధర్మపోరాటం కొరకు, ఖర్చు చేయవచ్చును.
8. **బాటసారికి**: ప్రయాణీకుల దగ్గర డబ్బులు లేని యెడల అతను ధనవంతుడైనా ఆ సమయములో అతని దగ్గర ప్రయాణపు ఖర్చులు మరియు భోజన ఖర్చులు లేని యెడల అతనికి ఇవ్వ వచ్చును.

## జకాహ్ కి సంబంధించి కొన్ని ముఖ్య సూచనలు:

1. జకాహ్ నిధిని పైన తెలిపిన అన్నింటి పై లేదా ఒక దానిపై లేదా కొన్నిటి పై ఖర్చు చేయవచ్చును.
2. అవిశ్వాసులకు జకాహ్ ఇవ్వబడదు. ఇస్లాం లోకి రాదలచుకుంటే ప్రోత్సహించుట కొరకు తప్ప.
3. ధనవంతులకు లేదా బనీ హాషిం తెగ వారికి గాని జకాహ్ ఇవ్వరాదు.
4. సమీప బంధువులలో నిరుపేదలకు, అక్కరలు తీరని వారికి జకాహ్ చెల్లించుట ఉత్తమము.
5. తమపై ఆధారపడిన వారికి జకాతు చెల్లించుట నిషిద్ధము. ఉదా: తల్లిదండ్రులు, భార్యా పిల్లలు, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు, మనుమలు, మునుమరాళ్ళు, తాత ముత్తాతలు.

6. ఎక్కడ ŷజకాహ్ వసూలు చేయబడునో అదే ప్రాంతములో ŷజకాహ్ ఖర్చు చేయుట ఉత్తమము.

7. భార్య తన భర్తకు ŷజకాహ్ ఇవ్వ వచ్చును. భర్త భార్యకు ఇవ్వరాదు.

8. తమ వాడుకలో ఉన్న వస్తువులపై ŷజకాతు లేదు. కాని బంగారం, వెండినగలపై ŷజకాతు చెల్లించివేయుట ఉత్తమం

9. కిరాయి కొరకు ఇవ్వబడే వస్తువులపై ŷజకాహ్ లేదు. కానీ దానిపై వచ్చే ఆదాయం పై ŷజకాతు చెల్లించాలి.

10. పంటలు మరియు పండ్ల పై, పంట పండిన వెంటనే, కోసినప్పుడే ŷజకాతు చెల్లించి వేయాలి.

11. భూమి త్రవ్వకాలలో లభ్యమైన ధనము, ససంపదలో 20% ŷజకాతు చెల్లించాలి.

12. ŷజకాహ్ సమయం పూర్తికాగానే ŷజకాత్ చెల్లించాలి.

13. ŷజకాహ్ చెల్లించకుండా చనిపోయిన యెడల అతని వారసులు ŷజకాహ్ చెల్లించి అతని ŷజకాహ్ అప్పును తీర్చవలెను

## ఉపవాసములు

**సియాం అర్థం: భాషాపరమైన అర్థము:** ఆగుట.

**సియాం : ధార్మికపరమైన అర్థము (తర్క తాత్పర్యం):** వేకువ ఝాము నుండి (ఫజ్ర్ అదాన్ కు కొంచెం ముందు నుండి) సూర్యుడు అస్తమించే వరకు (మగ్రిబ్ అదాన్ వరకు) తినడం, త్రాగడం మరియు భార్యతో కలవడంనుండి ఆగి ఉండుట.

**అల్లాహ్ సియాంని విధిగావించెను:**

يَا أَيُّهَا الَّذِينَ آمَنُواْ كُتِبَ عَلَيْكُمُ الصِّيَامُ كَمَا كُتِبَ عَلَى الَّذِينَ مِن قَبْلِكُمْ لَعَلَّكُمْ تَتَّقُونَ(183)

"ఓ విశ్వసించిన ప్రజలారా ఉపవాసాలు (సియామ్) మీ కొరకు విధిగా నిర్ణయించబడింది. ఏ విధంగా నైతే మీకు పూర్వం వారిపై కూడా విధించబడిందో. దీనివల్ల మీలో భయభక్తులు జనించే అవకాశం ఉంది." (2: 183)

شَهْرُ رَمَضَانَ الَّذِيَ أُنزِلَ فِيهِ الْقُرْآنُ هُدًى لِّلنَّاسِ وَبَيِّنَاتٍ مِّنَ الْهُدَى وَالْفُرْقَانِ فَمَن شَهِدَ مِنكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ

"ఖుర్'ఆన్ రమదాన్ నెలలో అవతరించబడింది. మానవులందరికీ మార్గదర్శకం, ఋజుమార్గం చూపే, సత్యాసత్యాలను వేరుపరిచే స్పష్టమైన ఉపదేశాలు అందులో ఉన్నాయి. కనుక ఇకనుండి రమదాన్ నెలను పొందే వ్యక్తి ఆ నెల అంతా ఉపవాసం ఉండాలి." **(2:185)**

**బుఖారీ – ముస్లిం హదీథ్ గ్రంథాలు :** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు:

"ఇస్లాం యొక్క పునాది 5 స్థంభాలపై ఉంచబడినది 1). ఎవ్వరూ ఆరాధనకు అర్హులు లేరు ఒకే ఒక అల్లాహ్ తప్ప, మరియు ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ యొక్క సందేశహరుడు అని సాక్ష్యమిచ్చుట, 2) సలాహ్ ని స్థాపించుట, 3) ŷజకాహ్ (విధి దానం) చెల్లించుట, 4) హజ్ చేయుట, 5) రమదాన్ నెల ఉపవాసములు ఉండుట."

**ఉపవాసము ఉండుట వలన కలిగే లాభములు:**

ఎన్నో విశ్వాసపు లాభములు మరియు ఆరోగ్య లాభములు కలవు.

1. చెడు అలవాట్లనుండి దూరం కాగలము. దైవ భక్తి పెంపొందును.

2. పరలోక భీతి

3. సహనం ఓపిక పెంపొందుట

4. బీదలపై కరుణాకటాక్షాలు పెరిగి, మానవత్వ ఏకీభావం పెంపొందుట.

5. అతిగా భుజించడాన్ని తగ్గించి, జీర్ణశక్తి పెంపొందును.

6. అల్లాహ్ యొక్క భయభక్తులు పెంపొందును.

## బుఖారీ మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు:

"ఉపవాసము నరకమునుండి రక్షించు ఢాలు."

## బుఖారీ మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు:

అబూ హురైరా రదియల్లాహు అన్హు గారి ఉల్లేఖన "ఎవరైతే రమదాన్ యొక్క ఉపవాసాలు అల్లాహ్ స్వీకరణ కొరకు మాత్రమే పాటించారో అతని మునుపటి పాపాలన్నీ క్షమించబడును" అని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహుఅలైహివసల్లం ఉద్బోధించారు"

## బుఖారీ మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు:

అబూ హురైరా రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు: "ఎవరైతే రమదాన్ నెలలో ఖియాం చేసారో (అంటే తరావీహ్ గానీ తహజ్జుద్ గాని చదివారో) అల్లాహ్ యొక్క స్వీకరణ యొక్క సంకల్పంతోనే వారి మునుపటి పాపములు క్షమించబడును."

## బుఖారీ మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు:

అబూ హురైరా రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు: "అల్లాహ్ ఈ విధముగా ఉపదేశించాడు: "ఆదం సంతతి యొక్క ప్రతి కార్యము తన కొరకు. కాని 'సౌమ్' (ఉపవాసము) నాకొరకు. నేను దాని ప్రతిఫలం నొసంగుతాను." ఉపవాసము ఒక ఢాలు. మీలో ఎవరైనా ఉపవాసం ఉన్న యెడల అతను భార్యతో కలువరాదు, తప్పుడు మాటలు పలుకరాదు, ఎవరైన వచ్చి అతనిని తిట్టినా, పోట్లాడినా అతనితో "నేను ఉపవాసము ఉన్నాను" అని చెప్పి తప్పించుకోవాలి. ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లం) యొక్క ప్రాణం ఎవరి చేతిలో ఉందో, ఆయన (అల్లాహ్) సాక్షిగా, ఉపవాసి యొక్క నోటి వాసన అల్లాహ్ దగ్గర కస్తూరి సువాసన కంటే ఎంతో ఉత్తమమైనది. ఉపవాసి రెండు సౌఖ్యాలు పొందుతాడు. ఒక సౌఖ్యం ఇఫ్తార్ సమయంలో పొందుతాడు, రెండవది తన ప్రభువును కలుసుకున్నపుడు."

## బుఖారీ మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు:

అబూ హురైరా రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు: "రమదాన్ మాసపు ప్రారంభముతో స్వర్గ ద్వారములన్నీ తెరువబడును."

## రమదాన్ నెల ప్రారంభమును తెలుసుకునే విధానము :

రమదాన్ మాసపు క్రొత్త నెలవంకను చూడటం, లేదా ఎవరైనా చూసిన వ్యక్తి సాక్ష్యం పలకటం ద్వారా రమదాన్ మాసము ప్రారంభమగును. (సూరా 2:185)

فَمَنْ شَهِدَ مِنْكُمُ الشَّهْرَ فَلْيَصُمْهُ {البقرة:١٨٥}]

"ఎవరైతే రమదాన్ మాసాన్ని పొందుతారో, వారు ఉపవాసం ఉండాలి." (2:185)

## బుఖారీ మరియు ముస్లిం హదీథ్ గ్రంథాలు:

అబూ హురైరా రదియల్లాహు అన్హు ఇలా ఉల్లేఖించారు: "ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు: "రమదాన్ మాసపు ఉపవాసములు నెలవంకను చూసి ప్రారంభించండి, మరియు వేరే మాసపు నెలవంకను చూసిన తరువాత విరమించుకండి."

## ముస్లిం హదీసు హదీథ్ గ్రంథం:

ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు: "ఆకాశములో మేఘాలు కమ్ముకుని ఉండి మీకు నెలవంక కానరాని యెడల మాసపు 30 రోజులు పూర్తి చేయండి."(ఇది షాబాన్ మరియు రమదాన్ నెలలకు వర్తిస్తుంది) రమదాన్ మాసము పూర్తి అగుటకు 30 రోజులైనా పూర్తి అవ్వాలి లేదా 29 రోజుల తరువాత కొత్త నెలవంకనైనా చూడాలి, లేదా కనీసం ఇద్దరు సత్యవంతులైన ముస్లింలు చంద్రుడిని స్పష్టంగా చూచినట్లు సాక్ష్యం అయినా ఇవ్వాలి.

# వివిధ రకముల ఉపవాసములు:

## 1. విధి ఉపవాసములు

i. రమదాన్ ఉపవాసములు

ii. పరిహారపు ఉపవాసములు

iii. మొక్కుకున్న ఉపవాసములు

## 2. విధి కాని ఉపవాసములు

i. సున్నహ్ ఉపవాసములు

ii. అయిష్టపు ఉపవాసములు

iii. నిషిద్ధింపబడిన ఉపవాసములు

## ఉపవాసపు మూల స్థంభములు:

i. ఉపవాసపు సంకల్పము.

ii. ఉపవాసమును భంగపరిచే వాటి నుండి వేకువజాము నుండి సూర్యాస్తమయము వరకు వేచి వుండుట.

## ఉపవాసపు నిబంధనలు:-

i. ముస్లిం అయి వుండాలి.

ii. యుక్త వయసుకు చేరి వుండాలి.

iii. బుద్ధి గలవాడై ఉండాలి (పిచ్చి వాడుగాని మతి స్థిమితము లేని వాడై వుండారాదు.

iv. బాటసారి కోసం ఉపవాసం తప్పని సరికాదు.

v. ఇది స్త్రీలకు పరిమితము బహిష్టు వచ్చిన సమయమున ఉపవాసము ఉండరాదు.

## ఉపవాసము సరియగునకు నిబంధనలు:-

i. ఇస్లాం స్వీకరించుట

ii. ముందు నుంచే (వాజిబ్) ఉపవాసములు సంకల్పము చేయుట

iii. బుద్ధి కలిగి ఉండుట.

iv. ఉపవాసము భంగపరిచే వాటి గురించి తెలిసి ఉండుట.

v. బహిష్టు రాకుండా ఉండుట మరియు ప్రసవించిన తర్వాత శుభ్రతపొందుట.

**ఉపవాసపు విధానం మరియు సున్నతులు :-** ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు ఆలైహి వసల్లం ఇలా ఉద్బోదించారు " ప్రజలు ఇఫ్ తార్ తొందరగా చేయుట వలన శుభాలు పొందుతారు. (బుఖారి & ముస్లిం)

## ఇఫ్ తార్ ముందు దుఆ చేయుట:-

ఉపవాసము ఉన్నవారు ఇఫ్ తార్ కి ముందు చేసే దుఆ రద్దు చేయబడదు.

## రమదాన్ ప్రత్యేకంగా శ్రద్ధగా చేయవలసిన శుభకార్యాలు:-

1. సహరీ చివరి ఘడియలలో చేయవలెను.
2. అధికంగా నఫిల్ సలాహ్ చేయవలెను
3. ఖుర్ ఆన్ పఠనము చాలా ఎక్కువగా చేయవలెను
4. ఉమ్రా చేయవలెను
5. తరావీహ్ సలాహ్ చేయవలెను
6. ఎతెకాఫ్ లో కూర్చో వలెను.
7. పుణ్యకార్యములు చాలా ఎక్కువగా చేయవలెను

## ఉపవాసములో చేయకూడని పనులు:-

1. గర్ గరా చేయుట గొంతు వరకూ నీళ్ళు వెళ్ళ నివ్వుట లేదా ముక్కులు నీరు లోపలకు పీల్చుట.

2. అబద్ధము  చెప్పుట, చాడీలు చెప్పుట, అశ్లీల మాటలు మాట్లాడుట.

3. అశ్లీల పనులను ప్రోత్సహించుట ఉదా: టివి చూడుట, పాటలు వినుట మొదలైనవి.

పైన తెలిపిన వాటి నుండి మిమ్మల్ని మీరు తప్పక కాపాడుకోవలెను.

## ఎలాంటి పరిస్థితులలో ఉపవాసము లేకుండా ఉండవచ్చును :-

1. ప్రయాణము కారణముగా

2. అనారోగ్యము కారణముగా

3. ఎవరినైనా ప్రాణాపాయము నుండి కాపాడుట కొరకు, గర్భిణి స్త్రీ లేదా పాలు ఇచ్చే తల్లి. (వీరు తమ ఉపవాసములను తర్వాత పూర్తి చేసూకోవలెను.)

## ఉపవాసమును భంగపరిచేవి :-

1. తినుట, త్రాగుట, ఇటువంటి ఏ పనైనా

2. భార్యతో కలియుట

3. బలవంతంగా వాంతి చేయుట

4. అశ్లీల మాటలు, లేదా చేష్టలు లేదా టివి చూచుట వలన మనీ వెలువడుట

5. స్త్రీకి మాసపు నెత్తురు లేదా గర్భిణీ స్త్రీకి నెత్తురు రావడంవలన

6. ఎక్కువగా నెత్తురు పొవుట లేదా తీయుట

7. ఉపవాసాన్ని  ఉపసంహరించుకున్నట్లు సంకల్పము చేసుకొనుట (అతను తినకపొయిన త్రాగకపొయినా కూడా)

పైన తెలుపబడిన ఉపవాసమును భంగపరిచే కార్యములు ప్రతి ముస్లింనకు తెలిసి వుండవలెను.

## ఉపవాసములకు బదులు :-

రమదాన్ మాసములో ఒకవేళ ఏపైనా దినములలో ఉపవాసము పాటించని యెడల, ఎన్ని రోజులు ఉపవాసం పాటించలేదో అన్ని రోజుల పాటు ఆ తర్వాత అయినా తప్పక ఉపవాసం ఉండవలెను. ఎవరైనా రమదాన్ మాసములో ఉపవాస సమయంలో భార్యతో కలిసిన యెడల అతను

1. ఒక బానిసను విముక్తి చేయాలి.

2. లేనిచో ఎకధాటిగా రెండు మాసములు ఉపవాసములు ఉండవలెను.

3. లేనిచో అరవై బీద ముస్లింలకు భోజనము పెట్టవలెను

## సున్నహ్ ఉపవాసములు :-

1. హజ్ కి వెళ్ళని వారు 9 జిల్ హజ్ అరఫా రోజు ఉపవాసము ఉండుట

2. షవ్వాల్ మాసములో 6 రోజులు ఉపవాసము ఉండుట

3. ముహర్రంలో ఆషురా రోజు ఉపవాసముండుట

4. దిల్ హజ్ యొక్క మొదటి 9 రోజులు ఉపవాసము ఉండుట

5. ప్రతి నెల 13,14,15 తారీఖులలో ఉపవాసముండుట

6. ప్రతి వారంలో సోమవారం మరియు గురువారం రోజు ఉపవాసము ఉండుట

7. దావుద్ అలైహిస్సలాం లాగా ఒక రోజు విడిచి ఒక రోజు ఉపవాసము ఉండుట

8. ఎవరికైతే పెళ్ళి చేసుకొనే స్థోమత లేదో వారు ఉపవాసములు ఉండి తన మనోవాంఛలను తగ్గించుకో వచ్చును

## ఈ క్రింది తెలుపబడిన రోజులలో ఉపవాసముండుట – మకరూహ్:-

1. హజ్ చేసే వారు అరాఫ్ రోజు ఉపవాసము ఉండుట

2. జుమహ్ రోజు, శనివారం రోజు, ఆదివారం రోజు ప్రత్యేకించి ఉపవాసము ఉండుట

3. ఎడతెరిపి లేకుండా ఉపవాసములుండుట (అకారణముగా)

4. షాబాన్ చివరి రోజు అనుమానం కొద్ది ఉపవాసముండుట (మొదటి రమదాన్ అవ్వచ్చు అనుకొని)

5. భర్త అంగీకరం లేకుండా భార్య (నఫీల్) ఉపవాసములుండుట

6. ఎప్పుడూ ఉపవాసములుండుట

## ఈ క్రింది తెలుపబడిన రోజులలో ఉపవాసముండుట నిషిద్ధంచబడినది:-

1. రెండు పండగల రోజులలో ఉపవాసముండుట

2. బహిష్టు స్త్రీ లేదా ప్రసవించిన స్త్రీ, పరిశుభ్రం కాక ముందు ఉపవాసముండుట

3. ఉపవాసము కారణంగా మరణం సంభవించే ప్రమాదమున్న ఎడల

4. అయ్యామ్ తష్రీఖ్ జిల్ హజ్ 11,12,13 రోజులలో ఉపవాసముండుట

## ఫిత్రా దానము (జకాతుల్ ఫిత్ర్)

**ఫిత్రా దానము అర్థము:** ఈదుల్ ఫిత్ర్ పండుగకు ముందు ఆహారధాన్యాల నుండి (బియ్యం, గోధుమలు మొదలగు వాటి నుండి) ఒక "సా" (3 కేజీలు) బీద ముస్లిములకు దానం చేయుట. ఇది ఉపవాస స్థితిలో జరిగే చిన్నచిన్న తప్పులకు పరిహారము వంటిది.

**ఫిత్రా దానము విధి అగుటకు కారణము:** హదీథ్ లలో ఈ విధముగా తెలుపబడినది: ఇది ఉపవాసి యొక్క చిన్నచిన్న పొరపాట్లను దూరము చేయును. బీదవారుకూడా అందరితో కలిసి పండుగ జరుపుకుంటారు, మరియు అల్లాహ్ కు కృతజతలు తెలుపుకోవడానికి – ఎవరైతే మనచేత రమదాన్ నెల ఉపవాసములు పూర్తి చేయించి ఇస్లాం యొక్క ఒక మూల స్థంభము పై అమలు చేసే శక్తిని మనకు ప్రసాదించాడో.

**ఎవరిపై ఈ ఫిత్రా విధి చేయబడినది:** 'ప్రతి ఒక్కరిపై' అనగా అప్పుడే పుట్టిన శిశువునుండి, పెద్దవారి వరకు, మరియు బానిసల తరఫు నుండి, అందరి తరఫు నుండి ఆ ఇంటి పెద్ద ఫిత్రా దానము చెల్లించాలి.

"అల్లాహ్ యొక్క ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతి ముస్లిం పై, స్వతంతృడుగాని, బానిసగానీ, పురుషుడుగాని, స్త్రీ గానీ, పిల్లలు గానీ, పెద్దవారుగానీ, అందరిపై ఒక 'సా' గోధుమలు లేదా ఒక 'సా' బార్లీ దానముగా తీయుటను విధిగావించిరి." (ముత్తఫఖున్ అలైహ్)

**ఫిత్రా దానము ఎవరికి చెల్లించాలి:** బీద ముస్లిములకు.

## ఫిత్రా దానము గురించి గుర్తుంచుకొన వలసిన విషయాలు:

1. ఫిత్రా దానము ఈదుల్ ఫిత్రా కి ముందు చెల్లించవలెను.

2. ఈదుల్ ఫిత్ర్ కు ఒకటి, రెండు రోజులు ముందుగా కూడా చెల్లించవచ్చును.
3. ఈదుల్ ఫిత్ర్ పండుగ తరువాత చెల్లించిన యెడల అది మామూలు దానము అగును. కనుక పండుగకు ముందే తప్పక చెల్లించవలెను.

## అల్ ఎతెకాఫ్

**ఎతెకాఫ్ : (భాషాపర అర్ధం )** ఒక దానితో తప్పక కలసి ఉండుట

**ఎతెకాఫ్ : ( ధార్మిక అర్ధం )** అల్లాహ్ యొక్క విధేయత కొరకు మస్జిద్ లో ఆగి ఉండుట

### ఎతెకాఫ్ వలన లాభములు:

౧.మనస్సును అల్లాహ్ యొక్క విధేయతకు దూరము చేసే వాటి నుండి కాపాడు కో గలుగుట.

౨. మనస్సును అల్లాహ్ యొక్క విధేయతలో నిమజ్ఞము చేసు కొని అల్లాహ్ యొక్క కారుణ్యాన్ని పొందగలుగుట

### ఎతెకాఫ్ విధములు :

1. **వాజిబ్** (నజర్) ప్రమాణము చేసిన ఎతెకాఫ్
2. **సున్నత్** రంజాన్ నెల చివరి ౧౦ రోజులు ఎతెకాఫ్

అబీ సఈద్ రజి అల్లాహు అన్హు ఇలా తెలిపారు , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం రంజాన్ నెల మొదటి పది రోజులు ఎతెకాఫ్ చేశారు మరియు తరవాత పది రోజులు ఎతెకాఫ్ చేశారు మరల ఇలా ఉద్బోదించారు లైలతుల్ ఖదర్ చివరి పది రోజుల లో ఉంది .

### ఎతెకాఫ్ మూల స్థంభాలు :

౧. అల్లాహ్ స్వీకరణ యొక్క సంకల్పం

2. ఐదు పూట్ల సామూహికంగా సలాహ్ చదవబడే మస్జిద్ లో మాత్రమే ఎతెకాఫ్ చేయాలి (కొంత మంది మత గురువులు జామియ మస్జిద్ లో నే ఎతెకాఫ్ చేయాలి అంటారు )

### ఎతెకాఫ్ షరతులు :

1. ముస్లిం ఐ వుండాలి
2. మతి స్థిమితం ఉండాలి
3. పరిశుభ్రంగా (తహార్ తో ఉండాలి )

### ఎతెకాఫ్ భంగ పరిచే కార్యములు :

1. అనవసరంగా మస్జిద్ బయటకు వెళ్లుట
2. భార్యతో సంభోగించుట (وَلَا تُبَاشِرُوهُنَّ وَأَنْتُمْ عَاكِفُونَ فِي الْمَسَاجِدِ) ٢-187

*(మీరు మస్జిద్ లో ఎతెకాఫ్ చేయునపుడు భార్యలతో సంభోగించకండి )*

3. ఎతెకాఫ్ షరతులు ఏవీ భంగ పరచ రాదు .

## ఎతెకాఫ్ భంగ పరచని కార్యములు :

అవసరం తీర్చు కొనుటకు మస్జిద్ బయటకు వెళ్ళ వచ్చును ( ఆహారము కొరకు , స్నానము కొరకు వజూ కొరకు , జుమా సలాహ్ కొరకు )

రోగిని పర్మార్శించుట కొరకు , మ్రుతుని జనాజా లో గాని వెళ్ళ రాదు ( సంకల్పము చేయు నపుడు వాటి కొరకు మినహాయించి సంకల్పము చేసి ఉన్న యెడల తప్ప )

## ఎతెకాఫ్ సున్నతులు:

1. ఏకత్వము వహించి ఏకాగ్రతతో అల్లాహ్ యొక్క స్వీకరణ పొందే తాపత్రయంతో అల్లాహ్ ను స్మరించుట ఖుర ఆన్ పారాయణం చేయుట, అల్లాహ్ ను వేడు కొనుట, అధిక సలాలను ఆచరించుట
2. అనవసరంగా మాట్లాడకుండా ఉండుట .

## లైలతుల్ ఖదర్

*إِنَّا أَنْزَلْنَاهُ فِي لَيْلَةِ الْقَدْرِ) لَيْلَةُ الْقَدْرِ خَيْرٌ مِنْ أَلْفِ شَهْرٍ*

*(మేము ఖుర ఆన్ ను ప్రాముఖ్యత గల రాత్రి లో అవతరింప జేశాము.౧ ఆ ప్రాముఖ్యత గల రాత్రి ౧౦౦౦ నెలల కంటే ఉత్తమ మైనది )౯౭- 1 ,3*

ఉమ్మల్ మోమినీన్ ఆయషా రజి అల్లాహు అన్ హ ఇలా ఉల్లేఖించారు - రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ను నేను లైలతుల్ ఖదర్ పొందిన యెడల ఏ దుఆ చేయాలి అని ప్రశ్నించగా , రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా తెలిప్యారు - **అల్లాహుమ్మ ఇన్నక అఫువన్ తుహిబ్బుల్ అఫువఫా అఫుఅన్నీ** - క్షమాపణను ప్రేమించే అల్లాహ్ నన్ను క్షమించు .

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా ఉద్బోధించారు - ఎవరైతే విశ్వాసంతో అల్లాహ్ స్వీకరణ కొరకు లైలతుల్ ఖదర్ లో మేల్కొని ఆరాధనలు చేస్తారో అల్లాహ్ వారి మునుపటి పాపములను క్షమించును

## ఉమ్రా عمرہ

**ఉమ్రా : (భాషాపర అర్థం )** దర్శించుట

**ఉమ్రా : ( ధార్మిక అర్థం )** అల్లాహ్ గ్రుహము యొక్క ప్రదక్షిణము చేసి , సఫా మర్వాల మధ్య నడిచి , క్షవరము చేయించు కొనే అల్లాహ్ యొక్క ఆరాధనను నిర్వర్తించుట .

**ఉమ్రా ఆజ్ఞ** : జీవిత కాలంలో ఒక సారి

**ఉమ్రా ఎప్పుడు విధి అగును** : స్థోమత (ప్రాప్తమైన) కలిగిన వెంటనే విధి అగును.

ఆయషా రజి అల్లాహు అన్హ ఇలా ఉల్లేఖించారు - నేను ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం ను స్త్రీల పై కూడా జహాద్ విధియా అని ప్రశ్నించాను .దానికి జవాబుగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వ సల్లం -అవును వారి పైకూడా జహాద్ ఉంది , దానిలో యుద్ధం ఉండదు అది హజ్ మరియు ఉమ్రా , అన్నారు .

4. **ఉమ్రా యొక్క షరతులు** : ౧. ముస్లిం ఐ వుండాలి ౨. స్వతంత్రుడై ఉండాలి ( స్వాతంత్రం లేక పోయినా ఉమ్రా చేయవచ్చును గాని వారి పై విధి కాదు ) ౩. యుక్త వయస్సు కు చేరిన వారు ( పిల్లలు కూడా ఉమ్రా చేయవచ్చును గాని వారి పై విధి కాదు ) ౪. మతి స్థిమితం ఉండాలి
5. ఆరోగ్య వంతులై ఉండాలి ప్రయాణపు ఖర్చులు తమ ఉపాధి అవసరాలకు మించి ఉండాలి
6. స్త్రీ వెంట ముహర్రిం ఉండాలి (ముహర్రిం : ఆమె భర్త లేక ఆమెతో పెళ్ళి చేసుకో కూడని వారు)

**ఉమ్రా యొక్కమూల స్థంభాలు**: ౧. ఉమ్రా సంకల్పము తో ఎహ్ రాం తొడుగుట . ౨. కాబా యొక్క ప్రదక్షిణము చేయుట ౩. సఫా మర్వాల మధ్య నడుచుట

గమనిక : ఏ మూల స్థంభమును విడిచినా ఉమ్రా పూర్తి కాదు . నియ్యత్ (ఎహ్ రాం ) చేయని ఎడల ఉమ్రా ప్రారంభమే కాదు .

**ఉమ్రా యొక్క విధులు** : ౧. మీఖాత్ నుండి సంకల్పము చేసి ఎహ్ రాం ( కుట్టు లేని రెండు బట్టలు ) ధరించుట ౨. క్షవరము చేయించు కొనుట ౩. తవాఫె విదా చేయుట (స్త్రీలకు బహిష్టు వస్తే ఆమె చేయ నవసరం లేదు ) .

గమనిక : విధిని విడిచిన యెడల ఒక గొర్రెను ఖుర్బానీ చేసి హరం లోని బీద వారికి ఇవ్వ వలెను .

**మీఖాత్ వివరణ** :

**కాలపు మీఖాత్** : ఏ సమయము లలో ఈ ఆరాధన చేయ వలెనో ఆ మాసములు - హజ్ కొరకు షవ్వాల్, జుల్ ఖాదా మరియు జుల్ హజ్ .

**స్థలపు మీఖాత్** : ఈ ౫ ప్రదేశముల నుండి తప్పక సంకల్పము చేసి బయలు దేర వలెను.

1. జుల్ హులైఫహ్ : ఇప్పుడు దీనిని అబ్ యారె అలి అంటారు .ఇది మదీనా వైపు నుండి వచ్చే వారి కొరకు .
2. అజ్జహఫహ్ : ఇది రాబిగ్ కి దగ్గరలో ఉన్నది . ఇది సిరియా ,ఈజిప్టు వైపు నుండి వచ్చే వారి కొరకు .
3. యలంలం : దీనిని ఇప్పుడు అస్సాదియ అంటారు. ఇది యమన్ వైపు నుండి వచ్చే వారి కొరకు.
4. ఖరన్ అల్ మనారుజిల్ : దీనిని ఇప్పుడు అస్సీల్ అ కబీర్ అంటారు. ఇది నజద్ వైపు నుండి వచ్చే వారి కొరకు.
5. జాత్ అల్ అరఖ్ : ఇది ఈరాఖ్ వైపు నుండి వచ్చే వారి కొరకు.

గమనిక : హజ్ లేక ఉమ్రా కొరకు వెళ్ళే వారు తప్పక ఈ ఐదు మీఖాత్ లలో ఏదో ఎక మీఖాత్ వద్ద ఎహ్ రాం కట్టి సంకల్పము చేయవలెను ( బలూగుల్ మరాం -590,591) . మీఖాత్ లోపల నివసించే వారు వారి నివాస స్థలము నుండియే ఎహ్ రాం కట్ట వలెను (సంకల్పము చేయవలెను)

**ఎహ్ రాం విధానము** : ఆ ఆరాధన యొక్క సంకల్పము చేయుట.

**ఎహ్ రాం తొడి గే ముందు చేయవలసిన సున్నతులు** : ౧. బొడ్డు క్రింద వెంట్రుకలు , చంక లోని వెంట్రుకలు , గోళ్ళు కత్తిరించ వలెను . ౨. స్నానము చేయవలెను . ౩. శరీరానికి సుగంధము పూయ వలెను ౪. ఎహ్ రాం కుట్టని ౨ బట్టలు తొడుగుట ( ఒకటి నడుముకు కట్టు కొని రెండవది భుజముల పైనుండి వేసుకోవలెను) ౫. స్త్రీలు తాము తొడిగే బట్టల తోనే సంకల్పము చేయవలెను .

సంకల్పము తప్పనిసరి ( చాలామంది ౨ కుట్టని బట్టలు వేసుకొనుటయే ఎహ్ రాం అనుకుంటారు గాని సంకల్పము చేయుట ద్వారానే హజ్ మరియు ఉమ్రా ఆరాధన ప్రారంభ మగును )

**ఎహ్ రాం స్థితి లో ని నిషిద్దములు (స్త్రీ పురుషు లిద్దరికీ)** : ౧. వెంట్రుకలు కత్తిరించుట ౨. గోళ్ళు కత్తిరించుట ౩. సుగంధము పూసు కొనుట ౪. పెండ్లి చేసు కొనుట ( చేసు కొన్న యెడల ఫిదియా చెల్లించాలి - ౩ రోజుల ఉపవాసం లేక ౬ గురు బీద వారికి భోజనము పెట్టుట లేక ఒక గొర్రె ను ఖుర్బానీ చేసి హరం లోని బీద వారికి దానంచేయవలెను) ౫. భార్యను ముద్దాడుట (ముద్దాడిన యెడల ఫిదియా చెల్లించాలి - మణీ వెలువడిన యెడల ఒక ఒంటె లేక ఆవును ఖుర్బానీ చేసి హరం లోని బీద వారికి దానంచేయవలెను - మణీ వెలువడని యెడల ౩ రోజుల ఉపవాసం లేక ౬ గురు బీద వారికి భోజనము పెట్టుట లేక ఒక గొర్రె ను ఖుర్బానీ చేసి హరం లోని బీద వారికి దానంచేయవలెను) ౬. భార్యతో సంభోగించుట (సంభోగించిన యెడల ఫిదియా చెల్లించాలి - ఒక ఒంటె లేక ఆవును ఖుర్బానీ చేసి హరం లోని బీద వారికి దానంచేయవలెను) ౭. నీటి జంతువును తప్ప వేరే జంతువులను వేటాడ రాదు (వేటాడిన యెడల ఫిదియా చెల్లించాలి - అటువంటి జంతువునే కొని విడిచి పెట్ట వేయవలెను )

**పురుషులకు మాత్రమే నిషిద్దములు**: ౧. తల పై బట్ట కప్పుకొనుట ౨. కుట్టిన బట్టలు తొడుగుట.

**స్త్రీలకు మాత్రమే నిషిద్దములు** : ౧.చేతి తొడుగులు తొడుగుట. ౨.ముఖం పై నిఖాబు వేసుకొనుట .

గమనిక : ౧. ఎహ్ రాం బట్టలు మీఖాత్ కంటే ముందే తొడగ వచ్చును గాని సంకల్పము మీఖాత్ నుండి మాత్రమే చేయవలెను . ౨. ఎహ్ రాం బట్టలను మార్చ వచ్చును , కడగ వచ్చును.

౩. అత్యవసర సమయములలో తహరత్ లేకపోయినా ఎహ్ రాం సంకల్పము చేయ వచ్చును గాని ఇది ఉన్నత మైన విధానానికి భిన్నము .

**తల్బియా** ఎహ్ రాం బట్టలు తొడిగి బండిలో కూచ్చుని మనస్సులో సంకల్పము చేసుకొని - లబ్బయక్ అల్లాహుమ్మ ఉమ్రతన్ - అనాలి ( ఓ అల్లాహ్ నేను హాజరైనాను ఉమ్మాహ్ చేయుట కొరకు). ఆతర్వాత ఈ విధము గా తల్బియా చదువు తుండ వలెను - లబ్బయక్ అల్లాహుమ్మ లబ్బయక్ , లబ్బయక్ లాషరీక లక లబ్బయక్ , ఇన్నల్ హంద వన్నీమత లక వల ముల్క్ లా షరీక లక్ - ( నేను హాజరైనాను ,ఓ అల్లాహ్ నేను హాజరైనాను , నేను హాజరైనాను నీకెవరూ భాగస్వాములు లేరు నేను హాజరైనాను , నిస్సంకోచంగా సకల స్తోత్రములు నీ కొరకే మరియు సకల కారణ్యము నీదే మరియు సకల అధికారము నీదే నీకెవరూ భాగస్వాములు లేరు )

**తవాఫ్** : కాబా గ్రుహము యొక్క ప్రదక్షిణము చేయుట

**తవాఫ్ షరతులు** : ౧. సంకల్పము చేయవలెను ౨. వజూ తో ఉండ వలెను ౩. కాబా గ్రుహము ను ఎడమవైపు ఉంచుతూ ౭ సార్లు ప్రదక్షిణము చేయ వలెను. మస్జిదే హరంలో ప్రవేశంచునపుడు కూడా కుడి కాలు ముందు పెట్టి మస్జిద్ లో ప్రవేశించే దుఆ యే చదవ వలెను .హజ్రె అస్వద్ నుండి ప్రదక్షిణము ప్రారంభించ వలెను (భుజముల పైనుండి కప్పు కున్న బట్టను ఎడమ భుజము పై ఉంచి రెండవ వైపును కుడి చేతి క్రింద నుంచి తీసి మళ్ళీ ఎడమ భుజము పై కప్పు కొన వలెను)

౧. హజ్రె అస్వద్ ను కుడి చేతితో తాకి మరి హజ్రె అస్వద్ ను చుంబించి లేదా ౨. హజ్రె అస్వద్ ను కుడి చేతితో తాకి ఆచేతిని చుంబించి లేదా ౩. హజ్రె అస్వద్ ను కుడి చేతితో సైక చేసి - ఇలా పలికి ప్రదక్షిణము ప్రారంభించ వలెను

- బిస్మిల్లాహి వల్లాహు అక్బర్ - అల్లాహుమ్మ ఈమానం బిక వతస్దీఖం బికితాబిక వ వఫఅం బిఅహ్ దిక వ ఇత్తిబాఅన్ లి సున్నతి నబియ్యిక్ ముహమ్మదన్ సల్లల్లాహు అలైహి వసల్లం (అల్లాహ్ నామముతో , అల్లాహ్ యే అత్త్యున్నతుడు - ఓ అల్లాహ్ నిన్ను విశ్వసించి , నీ పుస్తకమును సత్యమని ధ్రువీ కరించి నావాగ్దనమును పూర్తి చేస్తూ , ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి

వసల్లం యొక్క సున్నతు  అనుసరిస్తూ.) మొదటి ప్రదక్షిణము పూర్తి అయిన తర్వాత మిగిలిన ప్రదక్షిణముల ప్రారంభములో - అల్లాహు అక్బర్- అని ప్రారంభించ వలెను .

- ప్రదక్షిణము చేయు నపుడు ఏదుఆ అయినా చేయ వచ్చును
- యమని మూలకు చేరి నపుడు  దానిని కుడి చేతితో తాకవలెను

యమని మూలకు మరియు హజ్రె అస్వద్ కు మధ్య  - రబ్బనా ఆతినా ఫద్దునియా హసనతవ్ వఫిల్ ఆఖరతి హసనతవ్ వఖినా అజాబన్నార్ ( ఓ మా ప్రభూ  మాకు ఇహ లోకంలోను పరలోకంలోను సాఫల్యం ప్రసాదించు మరియు నరక శిక్షనుండి మమ్మల్ని కాపాడు ) చదువుట సున్నతు .

**గమనిక :** పురుషులు మాత్రము మొదటి మూడు ప్రదక్షిణము లలో రమల్ (వేగముగా నడుచుట)చేయుట సున్నతు

ప్రదక్షిణములు పూర్తి చేసిన పిదప  కుడి భుజము క్రిందకు తీసిన బట్టను మళ్ళీ రెండు భుజముల పై కప్పు కొని మఖామె ఇబ్రాహీం వైపుకు వెళ్తూ ఇలా చదవ వలెను - వత్తఖిజూ మిమ్మఖామి ఇబ్రాహీమ ముసల్లా  (మరియు మఖామి ఇబ్రాహీమును ప్రార్ధనా ప్రదేశముగా  చేసు కొండి).   ఆ తర్వాత మఖామి ఇబ్రాహీం వద్దకు వెళ్ళి రెండు రకాతుల సలాహ్ ఆచరించ వలెను. మొదటి రకాతులో  సూరె కాఫిరూన్ (109) రెండవ రకాతులో సూరె ఇఖ్ లాస్ (112) పఠించుట సున్నతు .  ఆ  తర్వాత  జంజం  నీరు కడుపు నిండా త్రాగ వలెను . ఆ తర్వాత సయి ప్రారంభించ వలెను

**సయి:** సఫా మరియు మర్వా  కొండల మధ్య ఆరాధన కొరకు నడుచుట

**సయి షరతులు:** ౧. సంకల్పము ౨. తవాఫు ముందు పూర్తి చేసి ఉండాలి ౩. సఫా నుండి ప్రారంభించి మర్వా వరకు ఏడు సార్లు తిరుగుట (సఫా నుండి మర్వాకు ఒకటి మర్వా నుండి సఫా కు వేరొకటి అగును)

సఫా కొండ ఎక్కుతూ ఈ విధముగా చదవ వలెను - ఇన్నస్సఫా వల్ మర్వత మిన్ షఆఇరిల్లాహ్ (నిశ్చయముగా సఫా మరియు మర్వా  అల్లాహ్ యొక్క సూచనలు ) ఆ తర్వాత - అల్లాహ్ ప్రారంభించిన  దగ్గర నుండే నేనూ ప్రారంభిస్తాను - అని పలికి సఫా కొండ పై ఎక్కి కాబా గ్రుహము వైపుకు తిరిగి దుఆ కొరకు చేతులు ఎత్తి ఈ దుఆ చదవ వలెను  - అల్లాహు అక్బర్ , అల్లాహు అక్బర్ , అల్లాహు అక్బర్ , లా ఇలాహ ఇల్లాహు వహ్దహు లాషరీక లహ్ ,లహుల్ ముల్కు వలహుల్ హంద్ , వహువ అలాకుల్లి షైఇన్ ఖదీర్ - లా ఇలాహ ఇల్లాహు వహ్దా , అన్ జజ వాదహు వనస్రహ్  అబ్దహు వహజమల్ అహ్ జాబ వహదహ్ -

(ఎవరూ  ఆరాధనకు అర్హులు లేరు ఒక్క అల్లాహ్ మాత్రమే తప్ప ,ఆయనకు భాక స్వాము లెవరూ లేరు , సకల రాజ్యములూ ఆయనవే, సకల స్తోత్రములు ఆయనకే , సకల స్రుష్టి పై ఆయన మాత్రమే అధికారము కలిగి ఉన్నాడు ). (ఎవరూ  ఆరాధనకు అర్హులు లేరు ఒక్క అల్లాహ్ మాత్రమే తప్ప,ఆయన తన వాగ్దానమును పూర్తి చేసెను , తన దాసునికి సహాయము చేసెను , ఆయన ఏకంగానే శత్రువులను ఓడించెను ) ఆ తర్వాత వేరే దుఆ చేసుకొనవచ్చును .

సయి చేయునపుడు ప్రత్తేక దుఆలు ఏమీ తెలుప బడలేదు, ఏ దుఆ లైనా చేసు కొన వచ్చును. మర్వా కొండపై ఎక్కి కూడా సఫా కొండ పై చేసిన దుఆలు చేయవలెను.  పురుషులు రెండు ఆకు పచ్చని ద్వీపముల మధ్య పరుగెత్త వలెను

**క్షవరము చేయించు కొనుట:** పురుషులు క్షవరము చేయించు కొనుట,  వెంట్రుకలు కత్తిరించుట కంటే  ౩ రెట్లు ఉత్తమము. స్త్రీ లు తమ జడ చివరి భాగపు ఒక అంగుళము పొడుగు వెంట్రుకలు కత్తిరించు కో వలెను. దీని తో అల్హందు లిల్లాహ్ ఉమ్రా పూర్తి అగును . తఖబ్బల్ మిన్నా మిన్ కుం . ఆమీన్